

పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్ 1980

శంకరాభరణం

ఈస్ట్మన్ కలర్

కె. విశ్వనాథ్

PRICE 75 P

కె. వి. మహదేవన్.. బాలుమహేంద్ర

నిర్మాతలు: ఏడిద నాగేశ్వరరావు, ఆకాశం శ్రీరాములు

— నటవర్గం —

జె. వి. సోమయాజులు, అల్లు రామలింగయ్య, చంద్రమోహన్

సాక్షి రంగారావు, భీమేశ్వరరావు, అర్జా జనార్ధనరావు

మంజు భార్గవి, మాస్టర్ తులసీరామ్, జి. నిర్మల, పుష్పకుమారి

దేవి వరలక్ష్మి, ఝాన్సి, జానకి, మరియు నూతననటి రాజ్యలక్ష్మి

— సాంకేతిక నిపుణులు —

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం	కె. విశ్వనాథ్, B. Sc.
మాటలు	జంధ్యాల
పాటలు	వేటూరి సుందరరామమూర్తి
సంగీతం	కె. వి. మహదేవన్
ఛాయాగ్రహణం	బాలు మహేంద్ర
నృత్యాలు	శేషు
కళ	తోట
కూర్పు	జి. జి. కృష్ణారావు
గాయనీ,గాయకులు	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి, వాణీ జయరాం, ఎస్. పి. శైలజ, మాధవపెద్ది రమేష్, జిత్ మోహన్ మిత్రా, పట్టాభి
శబ్దగ్రహణం	ఎ. ఆర్. స్వామినాథన్
దుస్తులు	కె. సూర్యారావ్
మేకప్	యం. సత్యం
పబ్లిసిటి	ఈశ్వర్ పబ్లిసిటీస్
పబ్లిసిటీ డిజైన్స్	గంగాధర్, ప్రాణి
స్టిల్స్	కె. సత్యనారాయణ
సహాయ దర్శకులు	వంశీ - జె. వెంకటేశ్వరరావు
ప్రొడక్షన్ మేనేజర్స్	పి. రాజగోపాల్, ఆర్. రవిప్రకాశ్
ప్రెస్ రిలేషన్స్	బి. ఎ. సుబ్బారావ్
ప్రొడక్షన్స్ ఛీఫ్	ఎ. జగన్మోహనరావు
సహకార దర్శకుడు	యస్. విజయ్
నిర్వహణ	జి. పృధ్వీరాజ్

సహనిర్మాతలు ; ఏడిద రామకృష్ణ, ఏడిద హరిబాబు, ఏడిద బాబ్జి, B. Com

కె. విశ్వనాథ్ దర్శకత్వంలో ....

పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్

"శంకరాభరణం"

రసహృదయులకు నమస్సుమాంజలులు...

"శిశుర్వేత్తి, పశుర్వేత్తి, వేత్తి గానరసం ఫణిః"
అన్నారు ఆర్యులు.

సంగీతంలోని మాధుర్యాన్ని శిశువులు, పశువులు, పాములు కూడా ఆనందిస్తాయట.

శాస్త్రీయ సంగీతం ఓ అమృత ధార. ఆ రసగంగని అందుకోడానికి మిమ్మల్ని మనసారా ఆహ్వానిస్తున్నాం. మహత్తైన ఆ జీవకళలోని తియ్యదనాన్ని చల్లదనాన్ని మీకు అందించాలన్న మా చిన్న ప్రయత్నాన్ని మీరు ఆశీర్వదిస్తారని ఆశిస్తూ ... ఎందరో మహానుభావులు అందరికీ మా వందనాలు.



○ పాటలు ○

పాట 1 రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి

పల్లవి : ఓం ఓం ఓంకారనాదాను సంధానమౌ గానమే శంకరాభరణము
శంకరగళ నిగళము శ్రీహరి పదకమలము
రాగరత్న మాలికా తరళము శంకరాభరణము.

చరణం శారద వీణా... రాగచంద్రికా పులకిత శారద రాత్రము
నారద నీరద మహతీ నినాద గమకిత శ్రావణ గీతము
రసికవశీకరరాగమై – తనుగంగలో తానమై పల్లవించు సామ,
వేదమంత్రము శంకరాభరణము.... శంకరాభరణము ॥ఓం॥

చరణం : అద్వైత సిద్ధికి, అమరత్వ లబ్ధికి గానమే సోపానము
సత్వసాధనకు, సత్యశోధనకు
సంగీతమే ప్రాణము – త్యాగరాజ హృదయమై
రాగరాజ నిలయమై
ముక్తినొసగు భక్తియోగ మార్గము,
మృతియులేని సుధాలాప స్వర్గము – శంకరాభరణము ॥ఓం॥
దపా దమా మాపాదప
దపా దమా పదపామ
గమపదదని సాపదదనిసరిగ
నిరిరిగగమ మగగరి రిసని నిదదదప శంకరాభరణము
రీససాస, రిరిసాస దాప
దని సదనిసదని దనిరిసానిదప దాదాదా
గరి గమ మగ గరిగరి మమగా

గరి గమపాగా మపద పదమప గరిసని సరిగసరి గరి గమ పమ

దప మగపమ దపనిద, పమ, దప, నిద, పని, దపనిద, సనిరిస

గారిసా, గరిసనిదరీసా, రిసనిదపసా

గరిసనిద, రిసనిదప, సనిదపమ - రిసానీ,

రిసనిదప నిదా సనిదపమాపా

రిసనిదప, పనిదపమ, దపమగరి, గామదా,

సిరి నిరిదపాప, రిసనిదపసి

దపమగరి, రిసనిదప, మగరిసని శంకరాభరణము.

పాట 2 రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : రాగం తానం పల్లవి

నా మదిలోనె కదలాడి కడతేరమన్నవి

నాదవర్తులై వేదమూర్తులై రాగకీర్తులై త్రిమూర్తులై ॥రాగం॥

చరణం : కృష్ణా తరంగాల సారంగరాగాలు

కృష్ణలీలా తరంగిణీ భక్తిగీతాలు

సత్యకేదారాల స్వరసుధాధారాలు

సరససాహిత్య క్షేత్రయ్యపదముల గాంధర్వాలు

క్షీరసాగర శయన దేవగాంధారిలో నీ పదకీర్తన సేయగా

సమ పదనిసా ॥రాగం॥

చరణం : శృతిలయలే జననీ జనకులు కాగా .. భావాల, రాగాల తాళాల తేలి

శ్రీ చరణమందార మధుపమ్ములై పూల నిర్మాల్య సేవల

మధుధారలే గ్రోలి -

భరతాభినయ వేద వ్రతదీక్ష పూని..కైలాసనదనా కాంభోజి రాగాన

శివపదన నర్తన సేయగా గమా పదనిసా....రాగం, తానం, పల్లవి॥

పాట 3 — రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : శంకరా నాద శరీరా పరా – వేదవిహార హరా – జీవేశ్వరా –

చరణం : ప్రాణము నీవని గానమే నీదని ప్రాణమే గానమని
మౌన విచక్షణ ధ్యాన విలక్షణ రాగమే యోగమని
నాదోపాసన చేసినవాడను నీవాడను నేనైతే
దిక్కరీంద్ర జిత హిమ గిరీంద్ర సితకంధరా నీలకంధరా
క్షుద్రులెరుగని రుద్రవీణ నిర్నిద్రగానమిది
అవధరించరా విని తరించరా ||శంకరా||

మెరిసే మెరుపులు మురిసే పెదవుల చిరు చిరు నవ్వులు కాబోలు
ఉరిమే ఉరుములు సరిసరి నటనల సిరిసిరి మువ్వలు కాబోలు
పరవశాన శిరసూగంగ ధరకు జారెనా శివగంగ
నా, గానలహరి నువు మునుగంగ ఆనంద వృష్టినే తడవంగ
||శంకరా||

పాట 4 — రచన : భక్త రామదాసు

పాడినవారు : వాణీ జయరాం

ఏ తిరుగనను దయజూచెదవో ఇనవంశోత్తమ రామా ||ఏ తిరుగ||
నా తరమా భవసాగర మీదను నళిన దళేక్షణ రామా ||నా తరమా||
శ్రీ రఘునందన సీతా రమణా శ్రితజన పోషక రామా ||శ్రీ రఘు||
కారుణ్యాలయ భక్త వరద నిను కన్నది కానుపు రామా ||కారుణ్య||
క్రూరకర్మములు నేరక చేసితి నేరము లెంచకు రామా ||క్రూర||
దారిద్ర్యము పరిహారము సేయవే దైవశిఖామణి రామా ||దారి||

కీర్తన : భక్త రామదాసు

పాట 6 పాడినవారు : వాణీజయరాం, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

బ్రోచేవారెవరురా నిను వినా రఘువరా నను ॥బ్రోచే॥
నీ చరణాంబుజములనే విడజాల కరుణాలవాల ॥నీచరణాం॥
ఓ చతురాననాది వందిత నీకు పరాకేలనయ్యా ॥ఓ చతురా॥
నీ చరితము పొగడలేని, నా చింతతీర్చి వరములిచ్చి వేగమే ॥నీచరితము॥
సీతాపతే నాపై నీకభిమానము లేదా ॥సీతాపతే॥
వాతాత్మజార్చిత పాద నా మొరలను వినరాదా
భాసురముగ కరిరాజును బ్రోచిన వాసుదేవుడవు నీవు కదా ॥భాసురము॥

పాట 7 రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జానకి

పల్లవి : త్యాగరాజస్వామి

చరణం : వేటూరి

పల్లవి : సామజవరగమన సాధుహృత్ సారసాబ్జపాల
కాలాతీత విఖ్యాత సామజవరగమన
సామనిగమజసుధామయగాన విచక్షణ గుణశీల
దయాలవాల మాంపాలయ

చరణం : ఆమని కోయిలా ఇలా – నా జీవన వేణువు ఊదగా
మధుర లాలసల మధుపలాలనల – పెదవిలోని మధువులాను
వ్రతము పూని జతకు చేరగా ॥సామజవరగమనా॥

చరణం : వేసవి వెన్నెలా ఇలా నా ఎదలో మల్లెలు చల్లగా
మదిని కోరికలు మదన గీతికలు
పరువమంత పిలుపులాన్సు పలికి నిన్ను పలుకరించగా,

పాట 7 కీర్తన : సదాశివ బ్రహ్మేంద్రస్వామి

పాడినవారు : వాణీజయరాం, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

మానస సంచరరే బ్రహ్మణి మానస సంచరరే
మదశిఖి పింఛాలంకృత చికురే
మహనీయ కపోలజిత ముకురే
శ్రీ రమణీకుచ దుర్గ విహారే సేవక జనమందిర మందారే
పరమహంస ముఖ చంద్రచకోరే పరిపూరిత మురళీరవధారే.

పాట 8 శ్లోకం – కాళిదాసు

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

మాణిక్య వీణాం ముపలాలయంతీం మదాలసాం
మంజుల వాగ్విలాసామ్ మహేంద్ర నీలద్యుతి కోమలాంగీం
మాతంగ కన్యాం – మనసాస్మరామి – చతుర్భుజే చంద్రకళా వతంసే
కుచోన్నతే కుంకుమ రాగశోణే –
పుండ్రేక్షు పాశాంకుశ పుష్ప బాణహస్తే నమస్తే నమస్తే జగదేకమాతః॥

పాట 9 కీర్తన ; భక్త రామదాసు

పాడినవారు : వాణీజయరాం

పలుకే బంగారమాయెనా – కోదండపాణి పలుకే బంగారమాయెనా
పలుకే బంగారమాయె – పిలచిన పలుకవేమి... ?
కలలో నీ నామస్మరణ మరువ చక్కని సామి –
పలుకే బంగారమాయెనా –

పాట 10 రచన : వేటూరి సుందరరామ్మూర్తి


పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, వాణీజయరాం

పల్లవి : దొరకునా.... దొరకునా ఇటువంటి సేవ-
నీపద రాజీవముల చేరు నిర్వాణ, సోపాన -
మధిరోహణము సేయు త్రోవ ॥దొరకునా॥

అతడు-ఆమె : రాగాలనంతాలు నీవేయి రూపాలు
భవరోగ తిమిరాల పోకార్చు దీపాలు.
నాదాత్మకుడవై నాలోన చెలగి
నా ప్రాణదీపమై నాలోన వెలిగే అ.... అ....
నినుకొల్చువేళ దేవాది దేవా ॥దొరకునా॥

ఆమె-చరణం : ఉచ్ఛ్వాస నిశ్వాసములు వాయులీనాలు
స్పందించు నవనాడులే వీణాగానాలు,
నడలూ, ఎదలోని సడులే మృదంగాలు,
నాలోని జీవమై నాకున్న దైవమై
వెలుగొందు వేళ మహానుభావా ॥దొరకునా॥

శ్రీ పద్మనాభ ప్రింటింగ్ వర్క్స్, విజయవాడ-2.



కె. విశ్వనాథ్
లక్ష్మీ ఫిలిమ్స్
పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్
శంకరాభరణం
నిర్మాతలు: ఏడిద నాగేశ్వరరావు, ఆకాశం శ్రీరాములు
సంగీతం: కె.వి. మహదేవన్